నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence I
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
సోమవారం 30 అక్టోబర్ 2023
GROUPS/DSC SPECIAL
నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# నీరు ప్రాణాధారం.. కలుషితమైతే ప్రమాదం

## నీటి కాలుష్యం

- నీరు సార్వత్రిక ద్రావణి.
- నీరు ప్రకృతి సిద్ధంగా, సహజంగా, స్వతహాగా తనను తాను శుభ్రం చేసుకొనే తత్వం కలిగి ఉంటుంది.
- అవాంఛనీయ పదార్థాలు నీటిలో కలిసి భౌతిక, రసాయనిక, జీవ సంబంధమైన మార్పులకు గురిచేసి దాన్ని తాగటానికి వీలులేని స్థితికి చేర్చడాన్నే జల/నీటి కాలుష్యం (Water Pollution) అంటారు.
- నీటి కాలుష్యం జరగడానికి కారణమైన పదార్థాలను 'నీటి కాలుష్య కారకాలు' అంటారు.
- నిర్థారిత స్థాయి కంటే ఎక్కువగా హానికరమైన పదార్థాలు కలవడం వల్ల నీరు కలుషితం అవుతుంది. మురుగునీరు, పరిశ్రమలు విడుదల చేసే వ్యర్థాలు, విషపూరితమైన రసాయనాలు నీటితో కలవడం వల్ల నీరు కలుషితం అవుతుంది.
- నీటిని కలుషితం చేసే ఈ పదార్థాలన్నింటినీ 'నీటి కాలుష్య కారకాలు' అంటారు.

**స్వచ్ఛమైన నీరు**

- రంగు ఉండదు
- వాసన ఉండదు
- కొంచెం రుచి కలిగి తాగడానికి అనుకూలంగా ఉంటుంది.
- కలుషిత రహితంగా ఉంటుంది.

**తాగేనీరు**

- సహజమైన నీరు రంగు, వాసన లేకుండా ఎలాంటి కలుషిత పదార్థాలు లేకుండా ఉంటుంది.
- ఈ నీరు రుచి కలిగి తాగడానికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని తాగడానికి ఉపయోగపడే నీరు అంటారు.




## నీటి PH కనుగొనటం

**ఆమ్లజలం:** నీటిలో నీలిరంగు లిట్మస్ పేపర్ ముంచినప్పుడు ఆ పేపర్ ఎరుపు (Red Colour) గా మారితే ఆ నీరు'ఆమ్లత్వం' గలిగిందని చెప్పవచ్చు. నీటి PH (హైడ్రోజన్ అయాన్ గాఢత) విలువ 7 కంటే తక్కువగా ఉంటే ఆమ్ల జలం అని పేర్కొనవచ్చు.

**క్షారజలం:** నీటిలో ఎరుపు లిట్మస్ పేపర్ ముంచినప్పుడు నీలిరంగుగా మారితే ఆ నీటిని క్షార జలంగా చెప్పవచ్చు. నీటి PH విలువ 7 కంటే ఎక్కువగా ఉంటే ఆ జలం క్షారత్వం కలది.

**తటస్థ జలం:** నీటి PH విలువ 7 ఉంటే ఆ జలం శుద్ధమైనదిగా చెప్పవచ్చు. సబ్బుతో నీరు చర్య జరిపి ఎక్కువ నురగను ఇస్తే ఆ జలం మంచినీరుగా, తక్కువ నురగను ఇస్తే కఠిన జలంగా చెప్పవచ్చు.

## నీటి కాలుష్యానికి కారణాలు

1. నిర్దిష్ట కాలుష్య కారకాలు
2. అనిర్దిష్ట కాలుష్య కారకాలు

**నిర్దిష్ట కాలుష్య కారకాలు**

- ఒకే వనరు ద్వారా విడుదలయ్యే కాలుష్య కారకాలను నిర్దిష్ట కాలుష్య కారకాలు అంటారు.

**ఉదా:** పరిశ్రమల నుంచి వెలువడే కలుషితాలు

- పరిశ్రమల నుంచి వెలువడే మురుగు నీరు, కలుషిత పదార్థాలు, కలుషిత రసాయనాలు నేరుగా నీటి వనరుల్లోకి వస్తాయి.

**అనిర్దిష్ట కాలుష్య కారకాలు**

- తక్కువ మోతాదులో కలుషితాలు విడుదల చేసే కారకాలను అనిర్దిష్ట కాలుష్య కారకాలు అంటారు.
- ఇవి నీటిని కలుషితం చేయడంలో ప్రధాన కారకాలు.
- వివిధ వనరుల నుంచి చిన్నచిన్న కాలుష్య కారకాలన్నీ కలిసి గుర్తించదగిన స్థాయిలో కాలుష్యంగా మారతాయి.

**ఉదా :** వ్యవసాయ ఎరువులు, పురుగు మందులు, కీటక నాశనులు

- పై కలుషితాలు వర్షపు నీటిలో కలిసిపోయి వివిధ జల వనరుల్లోకి ప్రవేశించి భూగర్భ జలంలో చేరతాయి.
- నిర్దిష్టం కాని వనరుల్లో తక్కువ కాలుష్య కారకాలు ఉంటాయి. వీటిని గుర్తించడం కష్టం.
- వ్యర్థ పదార్థాలతో నింపిన గోతులను ఏమంటారు?– లాండ్‌ఫిల్స్
- లాండ్‌ఫిల్స్ నుంచి కూడా కాలుష్య కారకాలు ఎక్కడికి ప్రవేశిస్తాయి? – నీటి రవాణా వ్యవస్థలోకి

**నీటి కాలుష్య కారకాలు**

1. నేలలో కలిసిపోయే వ్యర్థాలు (Biodeg redable waste)
2. మొక్కల పోషకాలు (Plant Nutrients)
3. ఉష్ణం (Heat)
4. అవక్షేపం(Sediment)
5. ప్రమాదకరమైన, విషపూరితమైన రసాయనాలు (Hazardous and toxic chemicals)
6. మందుల కర్మాగారాలు

**నేలలో కలిసిపోయే వ్యర్థాలు**

- జీవ సంబంధ వ్యర్థాల్లో ముఖ్యంగా మానవ, జంతువుల వ్యర్థాలుంటాయి.
- జీవ సంబంధ వ్యర్థాలు నీటి పంపిణీ వ్యవస్థలోకి ప్రవేశిస్తే నీరు కలుషితమవుతుంది.
- ఈ వ్యర్థాలు బ్యాక్టీరియాకు శక్తివనరు(ఆర్గానిక్ కార్బన్)గా ఉపయోగపడతాయి.
- జైవిక కార్బన్ నీటి ఆవిరి, కార్బన్ డై ఆక్సైడ్‌గా మార్పు చెందుతుంది.
- ఇది వాతావరణ కాలుష్యం, ఆమ్ల వర్షాలు కురవడానికి కారణమవుతుంది.
- ఈ విధంగా ఏర్పడే కాలుష్యాలు మరింత విస్తరించి ఇతర కాలుష్య కారకాల కంటే ఎక్కువ సమస్యాత్మకంగా మారుతాయి.

**జైవిక కార్బన్ వల్ల కలిగే నష్టాలు**

- ఆమ్ల వర్షాలు కురిపిస్తాయి.
- నీటిలో ఉండే వాయు సహిత బ్యాక్టీరియాను పెరిగేటట్టు చేస్తుంది.
- ఫలితంగా ఈ బ్యాక్టీరియాలు నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్‌ను ఎక్కువ మోతాదులో వినియోగించి, మిగతా జీవులకు అందకుండా చేస్తాయి.
- దీని వల్ల నీటిలో జీవించే మిగతా జీవులు మరణిస్తాయి.

## మొక్కల రసాయన పోషకాలు

- మొక్కల పోషకాలైన ఫాస్ఫేట్‌లు, నైట్రేట్‌లు, రసాయనిక ఎరువులు మైదలైనవి వ్యవసాయ భూముల నుంచి వర్షం ద్వారా కొట్టుకుపోయి నీటిలోకి చేరతాయి.
- పరిశ్రమల వ్యర్థాలు మురుగు నీటిలోకి ప్రవేశించి నీటిని కాలుష్యం చేస్తాయి.
- ఇది శైవలాలు, కలుపు మొక్కలు, బ్యాక్టీరియాలు విస్తరించడానికి సహాయపడుతుంది.
- చివరకు నీరు ఆకుపచ్చగా, మురికిగా, వాసన పట్టిన తెట్టుగా తయారవుతుంది.
- నీటిలో కుళ్లుతున్న మొక్కలు ఆక్సిజన్‌ను ఉపయోగించుకోవడం వల్ల జలచరాల్లో జీవుల్లో సమతుల్యత దెబ్బతింటుంది.
- జీవవైవిధ్యం తగ్గుతుంది.
- ఆక్సిజన్ అందక చివరకు జలచరాలు చనిపోతాయి.
- ఆ విధంగా నీటిలో పోషకాలు పెరిగి, మొక్కలు విపరీతంగా పెరిగి ఆక్సిజన్ పరిమాణం తగ్గడాన్ని యూట్రిఫికేషన్ అంటారు.
- ఇది నీటిలోని జీవులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.
- ఓడ ప్రమాదాల వల్ల సముద్రం నీటిపై ఏర్పడే నూనె తెట్టు వల్ల కలిగే నష్టం?– నీటిలో ఆక్సిజన్ కరిగే స్థాయిని తగ్గించి జలజీవులకు $O_2$ కొరత ఏర్పడుతుంది.

## ఉష్ణం

- ఉష్ణం కూడా నీరు కలుషితం కావడానికి ఒక కారణం.
- నీటి ఉష్ణోగ్రత పెరిగితే ఆ నీటిలో కరిగిన ఆక్సిజన్ పరిమాణం తగ్గిపోతుంది.
- వేసవికాలంలో వేడి నీటి బుగ్గలు, లోతైన కుంటల్లో ఉష్ణ కాలుష్యం సర్వసాధారణం.
- సహజంగా ఉష్ణ కాలుష్యం నీటి ఉష్ణోగ్రతను పెంచుతుంది.
- థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఇతర పరిశ్రమల్లో యంత్రాలను చల్లబరచడానికి ఉపయోగించే నీరు విడుదలై అది కాలుష్యాన్ని కలిగిస్తుంది.
- చేపలు, నీటి మొక్కలు నిర్దిష్టమైన ఉష్ణోగ్రత, ఆక్సిజన్ స్థాయిలు ఉన్న నీటిలో మాత్రమే జీవించగలవు.
- ఉష్ణోగ్రత పెరిగితే అవి మనుగడ సాగించలేవు.
- ఉష్ణ కాలుష్యం నీటి మొక్కల, జంతువుల వైవిధ్యాన్ని తగ్గిస్తుంది.

## అవక్షేపం

- అవక్షేప కాలుష్యాన్ని గుర్తించడం కష్టం. దీనికి కారణం ఇవి నిర్దిష్టం కాని వనరుల నుంచి రావడమే.
- నిర్మాణాలు, వ్యవసాయ వ్యర్థాలు మొదలైనవన్నీ పట్టణాల్లో కొట్టుకొచ్చే అవక్షేపాల ద్వారా నీటిలో చేరి పేరుకుపోతాయి.
- నీటి గొట్టాల్లో ఏర్పడే అవక్షేపం రక్షిత మంచినీటి సరఫరా పద్ధతిలో ఒక పెద్ద అవరోధంగా మారింది.
- ఈ నీరు ఉష్ణ కాలుష్య కారకంగా పనిచేస్తుంది.
- ఎందుకంటే మడ్డి నీరు ఎక్కువ సౌరశక్తిని పీల్చుకుంటుంది.

## మందుల కర్మాగారాలు

- నీటి కాలుష్యంగా మారే గృహ సంబంధ పదార్థాలు
- వ్యక్తిగత శుభ్రతకు ఉపయోగపడే మందులు
- లోషన్లు / క్రీమ్స్
- సబ్బులు

**నియంత్రించే చర్యలు**

- పరిశ్రమల వ్యర్థాలను శుద్ధి చేసి విడుదల చేయాలి.
- మురుగునీటిని ప్రత్యక్షంగా నదుల్లోకి విడుదల చేయకుండా అందులోని ఆర్గాన్ పదార్థాలను తీసేయాలి.
- రసాయన ఎరువులను, పురుగు మందులను విచక్షణరహితంగా వాడరాదు.
- సింథటిక్ డిటర్జెంట్‌ల వినియోగం తగ్గించాలి.
- చనిపోయిన మానవుల శవాలను, జంతు కళేబరాలను నదుల్లోకి వేయరాదు.
- వ్యర్థ పదార్థాల నుంచి, జంతు విసర్జితాల నుంచి బయోగ్యాస్ ఇంధనాన్ని తయారు చేయాలి. మిగిలిన దాన్ని ఎరువుగా వాడాలి.
- నదులు తీరం వెంబడి చెట్లు, పొదలను పెంచాలి.
- నీటి కాలుష్యం వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు తెలియజేసి, వారిని చైతన్యపరచాలి.
- కాలుష్యాన్ని తగ్గించేందుకు 4R ( Re cycle, Reuse, Recover, Reduce) నియమాలు అమలుపరచాలి.
- తరిగిపోయే ఇంధనాల వాడకాన్ని తగ్గించి, తరగని శక్తి వనరుల వైపు దృష్టి మళ్లించాలి.
- జల కాలుష్య నివారణ కోసం రాజ్యాంగంలో ఆర్టికల్ 253ను అనుసరించి 1974లో జల కాలుష్య నివారణ నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.
- సముద్ర జలాల్లోని నూనె పొరలను సూడోమోనాస్ లాంటి బ్యాక్టీరియా ఉపయోగించి విక్షాళనం చేయాలి.

## విషపూరిత రసాయనాలు

- సాధారణంగా మానవులు తయారుచేసి ఉపయోగించని పదార్థాలు, సరైన పద్ధతుల్లో శుద్ధిచేసి పారేయని పదార్థాలను, పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థాలను 'విషపూరిత రసాయనాలు' అంటారు.

**ఉదా:** ఆర్సెనిక్, సీసం, పాదరసం, కాడ్మియం, బట్టల రంగులు, ఇంటిని శుభ్రం చేయడానికి వాడే రసాయనాలు, టాయిలెట్ క్లీనర్స్

- ఒక ఇంజిన్ ఆయిల్ చుక్క ఎన్ని లీటర్ల నీటిని కలుషితం చేస్తుంది? – 25 లీటర్లు
- ప్రజలు తమ ఇంటి తోటల్లో, లాన్స్‌లో వాడే పురుగు మందులు, రైతులు వాడే పురుగు మందుల కంటే 10 రెట్లు ఎక్కువ కాలుష్యాన్ని కలుగజేస్తాయి.

### ప్రాక్టీస్ బిట్స్

1. నీలి రంగు లిట్మస్ పేపర్ నీటిలో ముంచినప్పుడు ఎరుపు రంగులోకి మారితే ఆ నీటికి ఉండే స్వభావం?
   1) ఆమ్ల స్వభావం
   2) క్షార స్వభావం
   3) తటస్థం 4) ఏదీ కాదు
2. PH విలువ 7 కంటే తక్కువగా ఉంటే అది ఏ జలం?
   1) క్షార జలం 2) ఆమ్ల జలం
   3) తటస్థ జలం 4) స్వచ్ఛమైన జలం
3. ఎరుపు రంగు లిట్మస్ పేపర్ ముంచినప్పుడు నీలి రంగులోకి మారితే ఆ నీటికి ఏ స్వభావం ఉంటుంది?
   1) ఆమ్ల స్వభావం
   2) క్షార స్వభావం
   3) తటస్థ స్వభావం 4) పైవన్నీ
4. సబ్బుతో చర్య జరిపి ఎక్కువ నురగనిస్తే అది ఏ జలం?
   1) మంచి నీరు 2) ఉప్పు నీరు
   3) మురుగు నీరు 4) ఏదీ కాదు
5. ఆమ్ల వర్షంలో తడిస్తే ఏం జరుగుతుంది?
   1) జలుబు చేస్తుంది
   2) జ్వరం వస్తుంది
   3) చర్మంపై పండ్లు ఏర్పడతాయి
   4) శరీరం తడుస్తుంది

**సమాధానాలు**

1. 1 2. 2 3. 2
4. 1 5. 3